మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

మార్చి, 2022 సంపుటి 11, సంచిక 10

www.namastenri.net





## 4 చోట్ల కమలానికి దక్కిన అందలం...

4వ పేజీలో...



పాన్ ఇండియా మూవీ రాధేశ్యామ్...13 పేజీలో...



ఆటా మహాసభలకు ఇళయరాజా...15 పేజీలో...



అంజమ్మగా 'వరలక్ష్మీ 12 పేజీలో...



ఉగాది నుంచి కొత్త జిల్లాల్లో పాలన 5వ పేజీలో...



మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ 6 పేజీలో...

Toll-Free: 767-100-4000

NCC Urban

Most of the times in our lives,
we end up with regret.
Don't let this repeat again.



6 Blocks are Handed Over
Few Flats are available in Block-7 to 12

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors
Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

Premium Blocks - 9 & 10 with 3380sft units

Exclusivity always meant for Exclusive people like you

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex



Contact: 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961, 91001 77701 saleshyd@nccurban.com | www.nccurban.com

TRIPURA
CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME





**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.

TRIPURA Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.





**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.



**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40 + acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

### 5 రాష్ట్రాల ఎన్నికల్లో

# 4 చోట్ల కమలానికి దక్కిన అందలం...పంజాబ్‌లో ఆప్‌కు విజయం

ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో 4 రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి విజయం దక్కింది. పంజాబ్‌లో ఆప్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్‌లలో భారతీయ జనతా పార్టీ అత్యధికస్థానాలను కైవసం చేసుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది. గోవాలో అతి పెద్ద పార్టీగా అవతరించింది. పంజాబ్‌లో ఆప్ పార్టీ సంచలన విజయాలను సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంది.









ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికారాన్ని భారతీయ జనతా పార్టీ మరోసారి దక్కించుకుంది. ఇది సామాన్య పౌరులు, ముఖ్యంగా మహిళలు బిజెపికి ఇచ్చిన విజయంగా చెప్పవచ్చు. దీంతో దేశరాజకీయాలను శాసించే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ అధికారాన్ని నిలబెట్టుకుంది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 403 సీట్లలో బీజేపీ, ఆప్నాదల్ కూటమి 266 స్థానాలను కైవసం చేసుకొని స్పష్టమైన మెజారిటీని సాధించింది. బీజేపీకి 254 సీట్లు, ఆప్నాదల్‌కు 12 సీట్లు దక్కాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 312 సీట్లు సాధించిన కమలనాథులకు ఈసారి సీట్లు తగ్గినా ఓట్లు పెరగడం విశేషం. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని గంపెడాశపెట్టుకున్న సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌కు ఈ ఫలితాలు నిరాశను ఇచ్చాయి. ఎస్పీ, ఆర్ఎల్డీ కూటమికి 113 స్థానాలు దక్కాయి. ఎస్పీ 105 స్థానాల్లో ఆర్ఎల్డీ 8 స్థానాల్లో విజయం సాధించాయి. బీజేపీ ప్రభంజనంలో కాంగ్రెస్, బహుజన సమాజ్ పార్టీలు కొట్టుకుపోయాయి. యూపీ చరిత్రలో ఎన్నడూలేనంత తక్కువ సీట్లు సాధించాయి. హస్తం పార్టీ రెండంటే రెండు సీట్లలో గెలుపొందితే, బీఎస్పీ ఒకే ఒక్క స్థానంలో గెలిచింది. ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ తదితర పార్టీలు ఖాతా తెరవలేకపోయాయి. యూపీలో ఒకసారి అధికారంలోకి వచ్చిన పార్టీ మళ్లీ గెలవడం అంటే అది కాంగ్రెస్ జమానాతోనే ముగిసిపోయింది. 1987 దాకా అక్కడ కాంగ్రెస్ దే రాజ్యం. ఆ పార్టీయే వరసబెట్టి గెలుస్తూ వచ్చేది. అలాంటిది బీజేపీ ఇపుడు 35 ఏళ్ల నాటి రికార్డుని బద్దల కొట్టింది. అయిదేళ్ల యోగీ పాలనకు మంచి మార్కులే పడ్డాయని, అందుకే మరోసారి ఆయనకే విజయాన్ని యుపి పౌరులు అందించారని అంటున్నారు. దేవభూమిగా పిలిచే ఉత్తరాఖండ్ మళ్లీ బిజెపి వశమైంది. సిఎం పుష్కర్ సింగ్ ధామి ఓటమి పాలయినా రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టడానికి అవసరమైన మెజారిటీని సాధించి చరిత్రను తిరగరాసింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే పార్టీ రెండు సార్లు అధికారంలోకి రావడం ఇదే మొదటి సారి. ఎంతో రాజకీయానుభవం ఉన్న హరీశ్ రావత్ నేతృత్వంలో బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించిన కమలనాథులు రాష్ట్రంలో కాషాయ జెండాను రెపరెపలా డించారు. మొత్తం 70 స్థానాలకుగాను ఆ పార్టీ 47 స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 19 చోట్ల గెలుపొందింది. ఇతరులకు 2 స్థానాలు దక్కాయి. ఇక 60 స్థానాలున్న మణిపూర్‌లోను బిజెపి 32 స్థానాలు గెలుచుకుని మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమయింది. కాంగ్రెస్‌కు కేవలం 5 సీట్లు దక్కగా, నాగా పీపుల్స్ పార్టీ(ఎన్‌పిపి)7, జెడి(యు)6, ఇతరులు 10 చోట్ల విజయం సాధించారు. ఇక 40 స్థానాలున్న గోవాలో బిజెపి సొంతంగా 20 స్థానాలు గెలుచుకుంది. ప్రభుత్వం ఏర్పాటుకు మరో ఒక స్థానం తక్కువయినప్పటికీ ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు ఆ పార్టీకి మద్దతు ప్రకటించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. కాంగ్రెస్‌కు 12, ఆప్‌కు3,టిఎంసికి 2 స్థానాలు దక్కాయి.

# ఏపిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో డిగ్రీ ఇంటర్న్‌షిప్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకువస్తు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పలు చర్యలను తీసుకువచ్చింది. అందులో అత్యు న్నత ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దటానికోసం చేపట్టిన సంస్కరణల్లో డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేసింది. ఇంజనీరింగ్ తదితర ప్రొఫెషనల్ కోర్సులకు ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ అమలు చేస్తున్నారు. నాన్ ప్రొఫెషనల్ కోర్సుల్లో నాలుగేళ్ల డిగ్రీ ఆనర్ కోర్సులు అభ్యసించే వారికి ఏడాది ఇంటర్న్‌షిప్‌ను ప్రవేశపెట్టారు. మూడేళ్లలో డిగ్రీ కోర్సు నుంచి ఎగ్జిట్ అయ్యేవారికి 10 నెలల ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేశారు. రెండేళ్లుగా కరోనా కారణంగా ఇంటర్న్‌షిప్ అమలులో ఆటంకాలు కలిగాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కరోనా తగ్గింది. కాలేజీల్లో ప్రత్యక్ష తరగతులూ జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇంటర్న్‌షిప్ అమలుకు ఏర్పాట్లు చేస్తోంది. విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌నకు రాష్ట్రంలోని 27,119 సంస్థలను గుర్తించారు. వీటిలో ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ప్రముఖ వర్తక, వాణిజ్య సంస్థలతో సహా కోర్సులతో సంబంధమున్న మైక్రో, స్మాల్, మీడియం, లార్జ్, మెగా సంస్థలను ఎంపికచేశారు. మాన్యుఫాక్చరింగ్‌తో పాటు సర్వీసు సంస్థలూ ఉన్నాయి. వీటిలో ఏపీ జెన్‌కో, హ్యుందాయ్, కియా మోటార్స్, విప్రో, అమర రాజా బ్యాటరీస్, కోల్గేట్ పామోలివ్ (ఇండియా) లిమిటెడ్, హీరో మోటోకార్ప్ లిమిటెడ్, జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, సెంబ్‌కార్ప్ ఎనర్జీ లిమిటెడ్, అరబిందో ఫార్మా లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, మైలాన్ లేబొరేటరీస్ లిమిటెడ్ సహా వేలాది కంపెనీల్లో ఇంటర్న్‌షిప్‌నకు అవకాశముంది.

# ఉగాది నుంచి కొత్త జిల్లాల్లో పాలన

## ఎపి ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉగాది నుంచి కొత్త జిల్లాల్లో పాలన ఉంటుందని ఆ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ప్రసంగిస్తూ కొత్త జిల్లాలతో ప్రజలకు మెరుగైన సేవలందనున్నాయన్నారు. వికేంద్రీకరణతోనే రాష్ట్రం డెవలప్ మెంట్ అవుతుందన్నారు. కరోనాతో దేశం, రాష్ట్రంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయన్నారు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇచ్చామన్నారు. కరోనా ఇబ్బందుల్లోనూ 23శాతం ఫిట్ మెంట్ ఇచ్చామన్నారు. పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచామన్నారు. కోవిడ్ ప్రతికూలతను ఎదుర్కొని మరీ ఆర్థికాభివృద్ధి సాధించి జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని చెప్పారు. నేరుగా నగదు బదిలీ ద్వారా ఇప్పటివరకు రూ.1,32,126 కోట్లను పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో సంస్కరణలు, నాడు-నేడు ద్వారా విప్లవాత్మక మార్పులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఐదు విడతల కరువు భత్యాన్ని ఒకేసారి విడుదల చేయడంతోపాటు 23 శాతం ఫిట్‌మెంట్‌తో 11వ వేతన సవరణ అమలు చేశాం. ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచడంతోపాటు ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నాం. సార్వత్రిక వైద్య బీమా పథకం కింద 2020-21లో ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ ర్యాంకింగ్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి ర్యాంక్ సాధించింది. వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ.16,255 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కొత్తగా 16 వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడంతోపాటు 11 వైద్య కళాశాలలు, బోధనాసుపత్రులను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నాం. పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం, డయాలసిస్ యూనిట్‌తో సహా 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నాం. గిరిజన ఉప ప్రణాళిక కింద ఐదు ఐటీడీఏ ప్రాంతాల పరిధిలో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నెలకొల్పనున్నాం. గర్భిణులు, బాలింతలు, పిల్లల్లో రక్త హీనత, పోషకాహార లేమి సమస్యలను అధిగమించేందుకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కోసం ఏటా రూ.1,956.34 కోట్లు వెచ్చిస్తున్నాం. వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం కింద ఇప్పటివరకు 52.38 లక్షలమంది రైతులకు రూ.20,162 కోట్లు అందించాం. అటవీ హక్కుల రికార్డుల సాగుదారులు, కౌలు రైతులకు ఈ ప్రయోజనాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మాదే. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకంతో 31 లక్షల మంది రైతులకు రూ.3,788 కోట్లు లబ్ధి చేకూర్చాం. ఈ పథకం ఇతర రాష్ట్రాలకు నమూనాగా నిలిచిందని నీతి ఆయోగ్ గుర్తించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ ద్వారా రూ.1,218 కోట్లు అందించాం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సుపరిపాలన ఇండెక్స్ 2020-21లో వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.



# తిరుమలలో శ్రీవారి ఆర్జితసేవలు యథాప్రకారం...ఏప్రిల్ 1 నుంచి







తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆర్జిత సేవలు తిరిగి ప్రారంభించి.. భక్తులను అనుమతించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్రం, అభిషేకం, కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార వంటి సేవలు నిర్వహించనున్నారు. కాగా, కొవిడ్-19 పరిస్థితుల ముందున్న విధానంలోనే ఆర్జిత సేవా టికెట్ల బుకింగ్ కొనసాగుతుందని టీటీడీ తెలిపింది. అదేవిధంగా కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలకు సంబంధించి భక్తులు నేరుగా పాల్గొనే విధానంతోపాటు వర్చువల్ విధానం కూడా కొనసాగుతుంది. వర్చువల్ సేవలను బుక్ చేసుకున్న భక్తులు ఆయా సేవల్లో నేరుగా పాల్గొనే అవకాశం లేదు. వారికి దర్శనం కల్పించడంతోపాటు ప్రసాదాలు అందించనున్నారు. అడ్వాన్స్ బుకింగ్‌లో ఆర్జిత సేవలను బుక్ చేసుకున్న వారిని, ఉదయాస్తమాన సేవ, వింశతి వర్ష దర్శిని సేవలు బుక్ చేసుకున్న వారిని ఏప్రిల్ 1వ తేదీ నుండి కొవిడ్-19 నిబంధనలు పాటిస్తూ ఆయా సేవలకు అనుమతించనున్నట్టు టీటీడీ తెలిపింది.

నమస్తే NRI

RNI APTEL/2010/34498

Voume:11 MARCH: 2022 Issue: 10

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# హైదరాబాద్‌లో రూ.15వేల కోట్ల పెట్టుబడితో మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్



తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పట్టుబట్టి మరీ హైదరాబాద్‌కు ప్రపంచ ప్రఖ్యాత మైక్రోసాఫ్ట్ కంపెనీ డేటా సెంటర్ ను తీసుకురావడంలో విజయం సాధించారు. హైదరాబాద్ ను డేటా సెంటర్ గా మార్చేందుకు కేటీఆర్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్‌ను తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషి మైక్రోసాఫ్ట్ ప్రకటనతో ఫలప్రదమైంది. దిగ్గజ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ సుమారు 15వేల కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఇండియాలో పూణె, ముంబై, చెన్నై నగరాల్లో ఉన్న డేటా సెంటర్లకు అదనంగా ఈ కొత్త కేంద్రం సేవల్ని అందించనున్నది. క్లౌడ్, ఏఐ ఆధారిత డిజిటల్ ఎకానమీ కస్టమర్లకు సాయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ సంస్థ వ్యూహాత్మకంగా ఈ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది.

మైక్రోసాఫ్ట్ పోర్ట్‌ఫోలియోలో ఉన్న క్లౌడ్, డేటా సొల్యూషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రొడక్టివిటీ టూల్స్, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్మెంట్‌లో సర్వీసులు ఇవ్వనున్నది. వ్యాపార సంస్థలకు, స్టార్టప్స్, డెవలపర్స్, ఎడ్యుకేషన్, గవర్నమెంట్ సంస్థలకు ఈ సేవలు అందనున్నాయి. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ల వల్ల ఇండియాలో కొత్తగా 15 లక్షల ఉద్యోగాలు వచ్చినట్లు ఓ స్టడీ ద్వారా తేలింది. దీనికి తోడు 169000 కొత్త ఐటీ జాబ్స్‌ను ఇచ్చారు.ప్రజలు, వ్యాపారల పట్ల ఉన్న నిబద్ధత వల్ల ప్రపంచంలో ఇండియా డిజిటల్ లీడర్‌గా ఎదుగుతోందని కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్‌తో డిజిటల్



ఎకానమీలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. దీని ద్వారా పెట్టుబడులు పెరగనున్నాయి. అన్ని పరిశ్రమలు, రంగాల్లోనూ క్లౌడ్ కీలకంగా మారుతోందన్నారు. హైదరాబాద్‌ను డేటాసెంటర్‌గా ఎంపిక చేసిన మైక్రోసాఫ్ట్ కంపెనీ నిర్ణయం పట్ల తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రానున్న అతిపెద్ద ఎఫ్‌డీఐ అవుతుందని ఆయన అన్నారు. మైక్రోసాఫ్ట్, తెలంగాణకు సుదీర్ఘ చరిత్ర ఉందని, హైదరాబాద్‌లో అత్యంత పెద్ద డేటా సెంటర్‌ను ఆ కంపెనీ ఓపెన్ చేయడం సంతోషకరమని, తెలంగాణ-మైక్రోసాఫ్ట్ మధ్య రిలేషన్ పెరగడం ఆనందంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. డేటా సెంటర్ వల్ల స్థానిక కంపెనీలకు క్లౌడ్ సర్వీసులు పెరగనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సపోర్ట్‌ను మైక్రాసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ అనంత మహేశ్వరి ప్రశంసించారు.

గచ్చిబౌలిలోని మైక్రోసాఫ్ట్ క్యాంపస్ లో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ అనంత్ మహేశ్వరి ఈ మే-రకు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు కోసం హైదరాబాద్ తోపాటు ఇతర నగరాలను పరిశీలించింది. కానీ కేటీఆర్ పట్టుబట్టి హైదరాబాద్ లో డేటా కేంద్రం ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేశారు. మైక్రోసాఫ్ట్ కంపెనీని అంగీకరించేలా చేశారు. మైక్రోసాఫ్ట్ నిర్ణయాలు అంత తేలికగా జరగవు. పక్కాగా పూర్తయిన తర్వాత అంగీకరిస్తారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం భూమిని మైక్రోసాఫ్ట్ కంపెనీకి చూపించింది. ఆ భూమి ప్రభుత్వం కల్పిస్తామని హామీ ఇచ్చిన సౌకర్యాల పట్ల మైక్రోసాఫ్ట్ సంతృప్తి వ్యక్తం చేసింది. ఆ తర్వాతే ఒప్పందం చేసుకున్నారు. ఇతర రాష్ట్రాలు పోటీపడినా కూడా కేటీఆర్ చొరవతో హైదరాబాద్ కే మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ దక్కింది. ఇప్పటికే హైటెక్ సిటీలో మైక్రోసాఫ్ట్ డెవలప్ సెంటర్ పెట్టిన తర్వాత అక్కడా ఐటీ భూమ్ మొదలైంది. సాఫ్ట్ వేర్ సిటీగా మారింది. ఇప్పుడు ఇదే తరహాలో మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ తో ఆ ప్రాంతమంతా ఐటీ రంగంలో మరింత విస్తృతి కలుగనుంది. ఇక మైక్రోసాఫ్ట్‌నే కాదు.. తెలంగాణలో డేటా సెంటర్ పెట్టాలని ఇప్పటికే అదానీ గ్రూప్ నిర్ణయించింది. హైదరాబాద్ లో 13 బిలియన్ డాలర్ల వ్యయంతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ రాకతో మరిన్ని కంపెనీల చూపు హైదరాబాద్ పై పడింది.

# అంతర్జాతీయ విమానాల రాకపోకల పునరుద్ధరణ

కొవిడ్ వల్ల రద్దు చేసిన అంతర్జాతీయ విమాన సర్వీసులను ఈ నెల 27వ తేదీ నుంచి పునరుద్ధరించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ సర్వీసులు సరిగ్గా రెండేళ్ల తర్వాత ప్రారంభం కానున్నా యి. కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో 2020 మార్చి 23న అంతర్జాతీయ విమానాలను రద్దు చేశారు. 2020 జూలై నుంచి 37 దేశాలకు సర్వీసులను అనుమతించారు. తాజాగా కొవిడ్ వ్యాప్తి తగ్గడం, ప్రపంచ వ్యాప్తంగా వ్యాక్సినేషన్ విస్తృతంగా సాగడంతో అంతర్జాతీయ సర్వీసులను పూర్తి స్థాయిలో ప్రారంభిస్తున్నట్లు పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.



# SAMOOHA
## PROJECTS PVT LTD

hmda Growing Global
APPROVED LAYOUT

APPROVED DTCP LAYOUT




### SAMOOHA Central Amazon City
@Meerkhanpet
LP NO: 000276/LO/PLG/HMDA/2021

- Srisailam Highway to Sagar Highway Conncting 100ft Road facing
- Meerkhanpet Village Kandukuru Mandal, R.R. Dist
- Close to Amazon Data Center, 20,000 Employment
- 1.5 KMS to Pharmacity @19,333 Acres
- Pharmacity 6,00,000 Employment
- Near to Eliminedu Aerospace @500 Acres
- HMDA Approved Layout

### SAMOOHA Pharma Avenue
@Nandiwanaparthy
LP NO: 280/2020/H

- 300Mts to Pharma City @ 19,333 Acres
- Close to Amazon Data Center, 20,000 Employment
- Proposed 100ft Road Facing
- Close to Ghanta Foods
- SPOT Registration
- Pharmacity 6,00,000 Employment
- Near to Eliminedu Aerospace @ 500 Acres
- DTCP Approved Layout

### SAMOOHA Golden Gate
@Yacharam
LP NO: 200/2021/HRO/HI

- Nagarjuna Sagar Road Highway Facing Residential Township @ 100 Acrs
- Multiplex, Mall, Commercial Complex, Villas, Open Plots
- Adjacent to Pharma City Gate @ 19,333 Acres
- Near to Amazon Data Center Campus @ 150 Acres
- Near to Eliminedu Aerospace @ 500 Acres
- Near to BDL - Ibrahimpatnam @ 500 Acres
- Near to BEL Company @ 123 Acres

Contact: 040 -42613261

www.samoohaprojects.com | info@samoohaprojects.com

# తానా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను 2022 ఫిబ్రవరి 21న వర్చువల్‌గా జరిపారు. తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి తెలుగు భాషా వైభవాన్ని వివరిస్తూ.. పర దేశంలో ఉంటూనే మాతృభాషను పరిరక్షించి పరివ్యాప్తం చేయడం లో తానా చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిజోరాం రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరి బాబు మాట్లాడుతూ మాతృదేశానికి ఎన్నో వేల మైళ్ళ దూరంలో ఉంటూ కూడా నెల నెలా తెలుగు వెన్నెల పేరిట సాహిత్య సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇప్పుడు 32 వ సమావేశం జరుపుకుంటున్న తానా సంస్థకు అభినందనలు తెలియజేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆంగ్ల భాష ఎంతో అవసరం అయినప్పటికీ దాని మోజులో పడి మన మాతృభాష తెలుగును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మరో గౌరవ అతిథిగా పాల్గొన్న మిజోరాం కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు మాట్లాడుతూ మిజోరాం రాష్ట్రం చాలా ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడుకుని ఉన్న, అక్షరాస్యతలో అగ్రస్థానం లో ఉన్న రాష్ట్రమన్నారు. అక్కడ చాలా తక్కువమంది తెలుగు వారు ఉన్నప్పటికీ వివిధ రంగాల్లో మంచి ఖ్యాతి గడిస్తున్నారని తెలిపారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహించిన ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో వివిధ రాష్ట్రాలనుండి తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో దాట్ల దేవదానం రాజు, పుదుచ్చేరి (యానాం), ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ (తమిళనాడు), యజ్ఞ నారాయణ (కేరళ), విజయభాస్కరరెడ్డి (మహారాష్ట్ర), తుర్లపాటి రాజేశ్వరి (ఒడిశా), లంక రుద్రమూర్తి (ఛత్తీస్ గడ్), రాపోలు బుచ్చిరాములు(గుజరాత్), వింజమూరి బాలమురళి (పశ్చిమ బెంగాల్), ఆచార్య యన్. లక్ష్మి అయ్యర్ (రాజస్తాన్), కమలాకర రాజేశ్వరి (న్యూ ఢిల్లీ)లు ఉన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 21 వ తేదిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకోవడానికి కారణాలను వివరించారు... అప్పటి తూర్పు పాకిస్తాన్, ఇప్పటి బంగ్లాదేశ్ లో అత్యధికంగా బెంగాలీ భాష మాట్లాడే ప్రజలపై అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూ భాషను జాతీయ భాషగా బలవంతంగా రుద్దినప్పుడు అక్కడి బెంగాలీలు తీవ్ర నిరసన తెలియజేస్తూ సాగించిన మహోద్యమంలో ఫిబ్రవరి 21, 1952 లో ఎంతో మంది మరణించగా, కొన్ని వందలమంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఈ విషాదకర సంఘటనలను ఐక్యరాజ్యసమితి గుర్తించి 2000 సంవత్సరం నుండి ఏటా ఫిబ్రవరి 21 ని అన్ని దేశాలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది అని తెలిపారు.



# 'ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి'

## అంతర్జాతీయ ప్రముఖుల మాట

పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఘంటావధాని' డా. సయ్యద్ రహమతుల్లా గారి గానావధానం కార్యక్రమం అంతర్జాల వేదికపై 14 దేశాల ప్రతినిధుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్, వంగూరి ఫౌండేషన్ ఆఫ్



అమెరికా, శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్, వంశీ ఇంటర్నేషనల్, శుభోదయం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, ఘంటసాల శతజయంతి సంవత్సరంగా 366 రోజులపాటు జరుగుతున్న "ఘంటసాల స్వర రాగ మహా యాగం" కార్యక్రమంలో భాగంగా 70వ రోజు విశేషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. డా. వంశీ రామరాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు ఘంట సాలగారికి భారతరత్న పురస్కారంతో గౌరవించాలని, ఆంధ్ర రాష్ట్రంలో ఒక జిల్లాకు ఘంటసాల పేరు పెట్టాలని సూచించారు. వంశీ సంస్థ తరఫున ఘంటసాల చదువుకున్న విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో ప్రతి సంవత్సరం, ఉత్తమ విద్యార్థికి స్కాలర్షిప్ అందించబోతు న్నామని ప్రకటించారు. 14 దేశాల నుంచి సుమారు 20 మంది పృచ్ఛకులు పాల్గొని ఘంటసాల మాస్టారి పాటలపై, వారి జీవిత విశేషాలపై వివిధ కోణాలనుంచి ఆసక్తికరమైన ప్రశ్నలు అడిగి సభను రక్తి కట్టించారు. సమయోచితంగా అడిగిన ప్రతి ప్రశ్నకు వెంటనే సంపూర్ణమైన వివరణతో అవధాని సమాధానాలను అందించి అందరిని అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మండలి బుద్ధ ప్రసాద్, మాధవపెద్ది సురేష్, సాలూరి వాసూరావు, భువనచంద్ర వంటి ప్రముఖులు విచ్చేసి విచ్చేసి ప్రసంగించారు. నిర్వాహకులుగా అమెరికా నుంచి డా. వంగూరి చిట్టెన్ రాజు సింగపూర్ నుంచి కవుటూరు రత్న కుమార్ పాల్గొనగా, రాధిక మంగిపూడి వ్యాఖ్యాతగా సభా నిర్వహణగావించారు.పృచ్ఛకులుగా గోవర్ధన్ మల్లెల, న్యూజి లాండ్, తటవర్తి కళ్యాణ్ చక్రవర్తి, రమకంచిభొట్ల, ఆస్ట్రేలియా, రాధిక నోరి, అమెరికా, లక్ష్మి రాయవరపు, కెనడా సత్య మల్లుల, మలేషియా, సింగపూర్ నుంచి ఊలపల్లి భాస్కర్, గుంటూరు వెంకటేష్, సుబ్బు వి పాలకుర్తి, కాత్యా యని గణేశ్న, ఉసిరికల తాతాజీ, ఖతార్, డాక్టర్ బూరుగుపల్లి వ్యాసకృష్ణ, ఉగాండా, విక్రమ్ కుమార్ పెట్లూరు, దక్షిణాఫ్రికా, వెంకప్ప భాగవతుల, ఖతార్, శ్రీమతి రాణి మాధవ్, ఒమాన్, డాక్టర్ వెంకటపతి తరిగోపుల, నార్వే, పీసపాటి జయ, హాంకాంగ్, రాజేష్ తోలేటి, యూ.కె, ఆర్ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.



## టాక్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ (టాక్) ఆధ్వర్యంలో లండన్ వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టాక్ ఉపాధ్యక్షురాలు శుష్మణ రెడ్డి అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శుష్మణ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందన్నారు. ఆత్మ విశ్వాసం, ధైర్యం ప్రధాన ఆయుధాలుగా ఆడపిల్లలు జీవితంలో ముందుకు సాగాలన్నారు. వచ్చిన అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురుషుల కన్నా మహిళలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలు చాలా కీలకమైన పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం అని పేర్కొన్నారు. స్థానికంగా మన స్వదేశం నుండి వచ్చిన మహిళలు, అమ్మాయిలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ వేడుకలను విజయవంతం చెయ్యడానికి కొన్ని వారాల నుండి కష్టపడి పని చేసిన టాక్ మహిళా నాయకులు జాహ్నవి దూసరి, విజితా రెడ్డి, శైలజ జెల్లా, స్నేహ నవాపేట్, సృజనా, శ్వేతాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టాక్ ప్రధాన కార్యదర్శి జాహ్నవి దూసరి, మహిళా సెల్ ఇన్చార్జ్ విజిత రెడ్డి దుగ్గంపుడి, మహిళా సెల్ కార్యదర్శి క్రాంతి రెటినేని, శైలజ జెల్లా, శ్రావ్య, స్నేహ, విద్యా పవిత్ర, స్వాతి, శ్వేతా మహేందర్, సృజనా,తదితరులు పాల్గొన్నారు.

## తానా విజ్ఞానజ్యోతి

పిల్లలకు చదువుతో పాటు సంస్కారం,నైతిక విలువలు నేర్పాలంటే ఎన్నో కథలు చెప్పాల్సిందే.. అందుకే నీతి కథలు,పురాణాల్లో కథలు,మహనీయుల చరిత్రలే కాక శతక పద్యాలూ ఇంకా ఎన్నెన్నో విశేషాలతో తానా విజ్ఞానజ్యోతిని తానా ఏర్పాటు చేసింది. ఉచితంగా నిర్వహించే ఈ తరగతుల్లో పిల్లలను చేర్పించాల్సిందిగా తానా కోరింది. పిల్లలకు నీతిని నేర్పించి, వారిలో భారతీయతను నింపడానికి అందరూ ముందుకు రావాలని, తరగతులు ప్రతీ ఆదివారం ఉదయం 9-10 ఇఎస్‌టిటైమ్‌లో జరుగుతాయి. అందరికీ ప్రవేశం ఉచితమని తానా ఓ ప్రకటనలో తెలిపింది.

# టీపాడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా పండుగలను విశ్వవ్యాప్తం చేస్తాం

డాలస్ తెలంగాణ ప్రజాసమితి (టీపాడ్) నూతన కమిటీ ఇటీవల ఏర్పడింది. ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా పండుగలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ గర్వించేలా నిర్వహిస్తామని కొత్త కార్యవర్గం పేర్కొంది. కొవిడ్ మహమ్మారి క్రమంగా కనుమరుగవుతున్నందున ఈ ఏడాది పరిస్థితులు అనుకూలిస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను, తెలంగాణ ప్రభుత్వాన్ని ఆకర్షించిన అమెరికాలోని డాలస్ తెలంగాణ ప్రజాసమితి(టీపాడ్)కి 2022 సంవత్సరానికి గాను కొత్తపాలకవర్గం ఎన్నికయింది. నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు పాలకమండలి సభ్యులందరూ ఫిబ్రవరి 12వ తేదీన ఫ్రిస్కో నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రమాణ-స్వీకారం చేశారు. స్థానిక నేతలు, టీపాడ్ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అమెరికా, భారత జాతీయ గీతాలను ఆలపించారు. రూప కన్నయ్యగారి, అనురాధ మేకల నిర్వహణలో స్థానిక గాయకులు స్నిగ్ధ ఏలేశ్వరపు, శ్రావణ్‌కుమార్ శ్రావ్యమైన గీతాలతో ఆహుతులను అలరించారు. గతేడాది బాధ్యతలు నిర్వర్తించిన కమిటీ సభ్యులు కొత్త పాలకవర్గానికి బాధ్యతలు అప్పగిస్తూ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో భాగంగా పద్మవిభూషణ్, బాబాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, ఇటీవలే పరమపదించిన లెజెండరీ సింగర్ లతామంగేష్కర్‌కు నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్‌పర్సన్ ఇంద్రాణి పంచెర్పుల, అధ్యక్షుడుగా ఎన్నికైన రమణ లష్కర్, సమన్వయకర్త పాండురంగారెడ్డి పాల్వాయి, కార్యదర్శి లక్ష్మీ పోరెడ్డి, ఉపాధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి మాట్లాడుతూ.. కొవిడ్ మహమ్మారి నుంచి బయటపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నందున.. ఎప్పటి మాదిరే ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా, తెలుగు ప్రజలు గర్వించేలా బతుకమ్మ, దసరా పండుగలను వేలాది మందితో భారీఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఏటా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలను, భోజన వితరణను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఫౌండేషన్ కమిటీ చైర్మన్ అజయ్‌రెడ్డి, వైస్‌చైర్మన్ జానకీరాం మందాడి, రావు కల్వల, రఘువీర్ బండారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను రేపటితరానికి అందించడంతో పాటు తాము నివసిస్తున్న ప్రాంతాల సంస్కృతిని సుసంపన్నం చేయడమే టీపాడ్ లక్ష్యమని వివరించారు. నరేష్ సుంకిరెడ్డి, కరణ్ పోరెడ్డి, చంద్ర పోలీస్ మరియు సతీష్ నాగిళ్ల మాట్లాడుతూ కొత్త ఎన్నికైన పాలకమండలి సభ్యులను అభినందించారు.

ఫ్రిస్కో పార్క్స్ అండ్ రిక్రియేషన్ బోర్డ్ సభ్యుడు, టీపాడ్ సలహాదారు అయిన వేణు భాగ్యనగర్ మాట్లాడుతూ.. డాలస్ తెలంగాణ ప్రజాసమితి విజయవంతంగా కార్యకలాపాలను నిర్వహించడానికి కారణం మహిళల భాగస్వామ్యమేనని కొనియాడారు. చివరగా.. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(టీఏఎన్‌టీఈఎక్స్) మరియు ఇండియన్ అసోసియేషన్ నార్త్ టెక్సాస్ (ఐఏఎన్‌టీ)లో పలు పదవులను అలంకరించడంతో పాటు ప్రస్తుతం నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) అధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డి కొర్సపాటిని టీపాడ్ నాయకత్వం సత్కరించింది.

### కొత్త కమిటీ

2022 సంవత్సరానికి గాను ఎగ్జిక్యూటివ్ కమిటీలో రమణ లష్కర్, మాధవి లోకిరెడ్డి, లక్ష్మీపోరెడ్డి, రత్న ఉప్పల, రవికాంత్ మామిడి, లింగారెడ్డి అల్వా, అనురాధ మేకల, మధుమతి వైశ్యరాజు, మంజుల తొడుపునూరి, శ్రీధర్ వేముల, శ్రీనివాస్ అన్నమనేని, శంకర్ పరిమల్, గాయత్రి ఋషిగంపల, స్వప్న తుమ్మపాల, రేణుక చనమోలు ఉంటారు. బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌గా టీపాడ్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌గా ఇంద్రాణి పంచెర్పుల, సుధాకర్ కలసాని, పాండురంగారెడ్డి పాల్వాయి, గోలి బుచ్చిరెడ్డి, మాధవి సుంకిరెడ్డి, అశోక్ కొండల, పవన్ గంగాధర, రావు కల్వల, జానకీరాం మందాడి, రఘువీర్ బండారు, రాం



# తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో తెలుగు తల్లికి పద్యాభిషేకం

తెలుగు తల్లికి పద్యాభిషేకం కార్యక్రమాన్ని తానా ఇటీవల ఘనంగా నిర్వహించింది. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న నెల నెలా తెలుగు వెలుగులో భాగంగాఫిబ్రవరి 27న, 33 వ అంతర్జాల దృశ్య సమావేశం తెలుగు తల్లికిపద్యాభిషేకం అనే కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ.. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించగల శక్తి పద్యానికున్నదన్నారు. పద్యం రాయగలగడం ఒక ప్రత్యేక కళ అన్నారు. ఈ నాటి కార్యక్రమంలో ఇంతమంది లబ్ధప్రతిష్ఠులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూరమాట్లాడుతూ ఏ ఇతర భాషలకూ లేనిపద్యం, అవధానంలాంటి సౌందర్యం, సొగసులు మన తెలుగు భాషకున్నాయన్నారు. ఇంతటి ఘనమైన మన మాతృభాషా పరిరక్షణ కోసం తానా కంకణం కట్టుకుని ఎన్నో దశాబ్దాలుగా అవిరళ కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ఛైర్మన్ డాక్టర్ వెలుగోటి భాస్కర సాయికృష్ణ మాట్లాడుతూ సాహిత్యలోకంలో అంతగా ప్రచారంలో లేని ప్రముఖ యోగిని, గొప్ప కవయిత్రి తరిగొండ వెంగమాంబ కలం నుండి భాగవతం, వేంకటాచల మహత్యం, రమా పరిణయం, యక్షగాన కృతులు, శివ నాటకం లాంటి అనేక ఉత్తమ సాహిత్య గ్రంథాలు వెలువడ్డాయని తెలిపారు. 12 స్కందాల భాగవతంలో 7, 8, 9, స్కందాలు అలభ్యంగా ఉన్నాయని, వాటి కోసం శోధించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు సుందర రామకృష్ణ, కళారత్న డాక్టర్ మీగడ రామలింగస్వామి, తెలుగుదండు వ్యవస్థాపక అధ్యక్షుడు పరవస్తు ఫణి శయనసూరి, పాతూరి కొండల్ రెడ్డి, గాయకులు చంద్ర తేజ, తాతా బాలకామేశ్వర రావులతో పాటు పలువురు సాహితీ వేత్తలు, కవులు, పండితులు, రచయితలు పాల్గొన్నారు.







# మహిళల ఆర్థిక స్థిరత్వంపై అవగాహన కల్పించిన నాట్స్

ఇల్లాలే ఇంటికి వెలుగు అనేది చాటి చెప్పేందుకు నాట్స్ నడుంబిగించింది. అతివలు ఆర్థిక స్థిరత్వం సాధించాలనేలక్ష్యంలో భాగంగా వారాంతాల్లో నాట్స్ వరుసగా మహిళల ఆర్థిక స్వావలంబనపై వెబినార్స్ నిర్వహిస్తోంది. ఇటీవల జరిగిన వెబినార్‌కి దునా ఎక్సోసియ(ఏడీఈ) విమెన్ ఎంపవర్‌మెంట్ సంస్థ నాయకురాలు, టెక్నాలజీ సొల్యూషన్స్ అండ్ ఐటీ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ దుర్గా ప్రశాంతి గండి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, మహిళల ఆర్థిక స్థిరత్వం అనే అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. అసలు మహిళలు పొదుపు ఎలా ప్రారంభించాలి..? చిన్న మొత్తాలతోనే పెద్ద పెద్ద ఆర్థిక లక్ష్యాలను ఎలా సాధించాలి..? రిటైర్‌మెంట్ సమయానికి ఆర్థికంగా ఏ ఢోకా లేకుండా ఎలా చేసుకోవాలి..? పొదుపుచేసిన సొమ్మును ఎలా పెట్టుబడులకు మళ్లించాలి..? ఆర్థిక అంశాలపై స్వల్పకాలిక లక్ష్యాలు ఎలా ఉండాలి...? దీర్ఘకాలికలక్ష్యాలు ఎలా ఉండాలనే అంశాలపై దుర్గా ప్రశాంతి గండి చక్కగా వివరించారు. క్రెడిట్ స్కోర్ ఎలా మేనేజ్చేసుకోవాలనేది కూడా స్పష్టంగా చెప్పారు. ఈ వెబినార్‌లో పాల్గొన్న మహిళల ఆర్థిక సందేహాలను నివృత్తి చేశారు. వారిలోసరికొత్త ఆర్థిక ఉత్సాహాన్ని నింపారు. ఈ వెబినార్‌కి మాధవి దొడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళలు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించిన కుటుంబాల్లో సంతోషాలకు కొదవ ఉండదనే భావనతోనే నాట్స్ మహిళల ఆర్థిక అక్షరాస్యతపై దృష్టిసారించిందని నాట్స్ ఛైర్ విమెన్ అరుణ గంటి అన్నారు. నాట్స్ ఇక ముందు మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలుచేపడుతుందని ఆమె తెలిపారు. ఈ వెబినార్స్ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన జయశ్రీ పెద్దిబొట్ల, జ్యోతి వనం, లక్ష్మి బొజ్జ, బిందు యలమంచిలి, పద్మజ నన్నపనేని, ఆషా వైకుంఠం, ఉమ మాకం, గీత గొల్లపూడిలను నాట్స్ అధ్యక్షుడు విజయ్ శేఖర్ అన్నే ప్రత్యేకంగా అభినందించారు.

# హెచ్1బీ వీసా పరిమితి 65,000కు సరిపడా దరఖాస్తుల రాక

ప్రస్తుత సంవత్సరానికి అమెరికా వెళ్ళేందుకు ముఖ్యంగా ఐటీ కంపెనీ ఉద్యోగులు దరఖాస్తు చేసుకునే హెచ్1బీ వీసా దరఖాస్తులు పరిమితి 65,000కి సరిపడా అందాయని అమెరికా వీసా వ్యవహారాలను పర్యవేక్షించే సంస్థ ప్రకటించింది. విదేశీ ఉద్యోగస్తులు అమెరికాలో పనిచేసేందుకు ఈ వీసాను కేటాయిస్తారు. అమెరికా చట్ట సభలు విధించిన ప్రకారం ఏటా 65వేల వరకు గరిష్టంగా ఈ వీసాలను కేటాయిస్తారు. మరో 20వేల వీసాలను యూఎస్ అడ్వాన్స్‌డ్ డిగ్రీ ఎగ్జెంషన్ కింద కేటాయిస్తారు. ఈ రెండు కేటగిరీలకు సరిపడా దరఖాస్తులు తమకు ఇప్పటికే అందాయని యూఎస్ పౌర, వలస సేవల సంస్థ (యూఎస్‌సీఐఎస్) తెలిపింది. ఈ వీసా దరఖాస్తుల పరిశీలన, ఆమోదం తదితర ప్రక్రియలను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది.






# నాట్స్ ఆధ్వర్యంలో మినీ తెలుగు సంబరాలు

నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో డల్లాస్ వేదికగా మినీ తెలుగు సంబరాలు జరగనున్నాయి. 2022 మార్చి 25, 26 తేదీల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చకచక జరుగుతున్నాయని నాట్స్ చైర్‌పర్సన్ అరుణ గంటి, నాట్స్ ప్రెసిడెంట్ విజయ్ శేఖర్ అన్నే తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, మాజీ జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించనున్నారు. టాలీవుడ్ దర్శకురాలు నందినిరెడ్డిలతో పాటు పాయల్ రాజ్‌పుట్, హెబ్బాపటేల్, రవి ప్రకాష్, పూజా జవేరి, భానుశ్రీ, నందినీ రెడ్డి, చంటి, ఇమ్మాన్యుయేల్, నూకరాజు, సుధాకర్ ,చైతన్య తదితరులు పాల్గొంటున్నారు. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీత దర్శకుడు కోటి సంగీత కచేరి జరుగుతుంది. దీంతోపాటు తారలచే అనేక సాంస్కృతిక అంశాలు, కామెడీ స్కిట్‌లు మరియు నృత్య అంశాలు కూడా ప్రదర్శించనున్నారు. గాయనీ గాయకులు అఖిల మన్మధూర్, శృతి నండూరి, శ్రీకాంత్ సందుగు, ప్రసాద్ సింహాద్రి ఈ కార్యక్రమంలో పాటలను పాడనున్నారు. సాహిత్య వింజమూరి యాంకర్‌గా వ్యవహరించనున్నారు. పలువురు సినిమా, బుల్లితెర నటులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు.

# స్టాక్ టన్‌లో శివ విష్ణు ఆలయ ప్రతిష్ఠామహోత్సవం

స్టాక్‌టన్ హిందూ కల్చరల్ అండ్ కమ్యూనిటీ సెంటర్ (ఎస్‌హెచ్ సీసీసీ) ఆధ్వర్యంలో నిర్మించిన శివ విష్ణు ఆలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. 4 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 30 కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణం జరగడం విశేషం. స్టాక్‌టన్ పరిసర ప్రాంతాల్లోని భక్తుల కోసం ఆలయంతో పాటు యోగా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఆ ఆలయ ప్రాణ ప్రతిష్ట, సంప్రోక్షణ, కుంభాభిషేకం, ప్రారంభ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా జరిగిన క్రతువులు భక్తుల సందడి మధ్య వైభవంగా ముగిశాయి. ఆలయ అధ్యక్షులు సంజీవ్ గోస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు డా.రఘునాథ్ రెడ్డి, వైఖానస ప్రధాన అర్చకులు సత్యనారాయణ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, శైవాగమ అర్చకులు సాయి వెంకట క్రిష్ణ తదితరులు కార్యక్రమానికి విచ్చేశారు. ప్రముఖ గురు వాసమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎస్‌ఎఫ్‌వో ఇండియన్ కాన్సులేట్ సీజీఐ డా.టీ.వీ నాగేంద్ర ప్రసాద్ దంపతులు విచ్చేశారు. ముగింపు కార్యక్రమానికి స్టాక్‌టన్ పరిసర ప్రాంతాల్లోని స్థానికులు, తెలుగువారు, పంజాబీ కుటుంబాల వారు, భారతీయులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## టిటిఎ ఆధ్వర్యంలో న్యూజెర్సిలో మెగా కన్వెన్షన్....

# ఎస్‌పిబి చరణ్, శైలజ పాటల విభావరి

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూజెర్సిలో మే 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న మెగా కన్వెన్షన్‌కు ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఇందులో భాగంగా కన్వెన్షన్‌కోసం ఏర్పాటైన కమిటీలు తమకు కేటాయించిన పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ కన్వెన్షన్ కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. మే 29వ తేదీన ఉదయం 8 నుంచి 11 వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణత్సోవం జరుగుతుందని టిటిఎ కన్వెన్షన్ కన్వీనర్ శ్రీనివాస్ గనగోని, రిలిజియస్ కమిటీ చైర్ రామకృష్ణ సన్నిధి తెలిపారు. టిటిఎ అధ్యక్షుడు మోహన్ పాటలోళ్ళ, టిటిఎ ప్రెసిడెంట్ ఎలక్ట్ వంశీరెడ్డి, కన్వెన్షన్ కన్వీనర్ శ్రీనివాస్ గనగోని ఇతర కమిటీలు కన్వెన్షన్‌కు అవసరమైన కార్యక్రమాల ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. వినోదం, సమాచార, వినూత్న అత్యాధునిక సాంకేతిక సెమినార్‌లు, చర్చలు, విభిన్న రంగాలకు చెందిన వందలాది మంది ప్రముఖులతో కలిసి ప్రదర్శించే కార్యక్రమాలతో మెగా కన్వెన్షన్ ఆకట్టుకుంటుందని చెబుతున్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో బిజినెస్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అనేక రకాల ప్రచార / సమాచార ఉత్పత్తులు, ప్రదర్శనలు, బోటిక్‌లు, జ్యువెలరీ స్టాల్స్‌తో అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని కూడా పొందే అవకాశాన్ని కూడా ఈ మెగా కన్వెన్షన్ అందిస్తోంది. సమావేశానికి హాజరయ్యే వారికోసం భారతీయ మరియు అమెరికన్ వంటలను వడ్డిస్తున్నారు. రుచికరమైన ఈ వంటలను మరియు తియ్యని అనుభూతులను పొందాలంటే మీరు ఈ కన్వెన్షకు రావాల్సిందేనని నిర్వాహకులు చెబుతున్నారు.

ఈ కన్వెన్షన్‌లో ఎన్నో కార్యక్రమాలు, ఎంతోమంది కళాకారుల ప్రదర్శనలు కూడా ఉన్నాయి. ప్రముఖ తెలుగు సినీ మరియు టీవీ కళాకారుల నృత్యం, గానం ప్రదర్శనలతో కూడిన స్థానిక మరియు అంతర్జాతీయ ప్రముఖ కళాకారులచే తెలంగాణ మరియు తెలుగు ఫుట్‌టాపింగ్ ప్రదర్శనలను కన్వెన్షన్‌లో ఏర్పాటు చేస్తున్నారు. లెజెండరీ సింగర్ పద్మవిభూషణ్ బాలసుబ్రహ్మణ్యంకు నివాళులు అర్పిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కుమారుడు ఎస్పీ చరణ్, ఎస్పీ శైలజతోపాటు ఉష, సింగర్ సునీత, కాప్రిసియో బ్యాండ్ ద్వారా మ్యూజికల్ షో. మా మెగా కన్వెన్షన్ స్కెట్ వంటి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.





# యాక్షన్ థ్రిల్లర్‌గా అజిత్ మరో మూవీ

హైదరాబాద్‌లో అజిత్ సినిమా షూటింగ్ ప్రారంభమవుతోంది. వినోద్ తొ కలిసి అజిత్ నటిస్తున్న ఈ చిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా ఉంటుందని చెబుతున్నారు. ఎకె61 పేరుతో ఈ సినిమా త్వరలో సెట్స్‌పైకి వెళ్లడానికి సిద్ధంగా ఉంది. మూవీ మేకర్స్ కూడా ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. స్టైలిష్ స్టార్ హెచ్ వినోద్ దర్శకత్వంలో మునుపెన్నడూ చూడని గెటప్‌లో, పొడవాటి గడ్డంతో.. విభిన్నమైన కేశాలంకరణతో అజిత్ ఇందులో కనిపిస్తున్నాడు అజిత్ డ్యుయల్ గెటప్ లో కనిపించేందుకు అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బే వ్యూ ప్రాజెక్ట్స్ బ్యానర్‌పై బోనీ కపూర్ నిర్మిస్తున్నారు. అధికారికంగా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# అంజమ్మగా 'వరలక్ష్మీ శరత్ కుమార్'

తమిళనటి వరలక్ష్మీ శరత్ కుమార్ తెలుగులో తెనాలి రామకృష్ణ బీఏ బీఎల్' .. 'క్రాక్' .. 'నాంది' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది. హీరో బాలకృష్ణ గోపీచంద్ మలినేని సినిమాలోను, 'హనుమాన్' సినిమాలోను ఆమె చేస్తుందనే టాక్ వినిపించింది. తాజాగా 'హనుమాన్' నుంచి ఆమె ఫస్టులుక్ ను రిలీజ్ చేశారు. 'అంజమ్మ' అంటూ ఆమె పాత్ర పేరును కూడా పరిచయం చేశారు. ఈ పోస్టర్ లో ఆమె పెళ్లి కూతురు లుక్ తో కొబ్బరి గెల పట్టుకుని రౌడీలను ఉతికి ఆరేసే పనిలో ఉన్నట్టుగా కనిపిస్తోంది. అంజనాద్రి నేపథ్యంలో ఈ సన్నివేశం జరుగుతున్నట్టుగా చూపించారు. బహుశా ఆమె కథానాయకుడికి తల్లి పాత్రను ధరించి ఉంటుందని అనుకోవచ్చు. తేజ సజ్జ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో ఆయన జోడీగా అమృత అయ్యర్ అలరించనుంది. నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తున్నాడు.





# 'విక్రమ్' రిలీజ్ డేట్ లాక్

తమిళ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో విశ్వ నటుడు కమల్ హాసన్ సినిమాలకి కొంచెం గ్యాప్ ఇచ్చారు. భారతీయుడు 2 సినిమా స్టార్ట్ చేసినా.. కొన్ని వివాదాల వల్ల ఆ సినిమా షూటింగ్ మధ్యలోనే ఆగిపోయింది. భారతీయుడు సినిమా తరువాత ఆయన ప్రకటించిన సినిమా విక్రమ్. లాక్ డౌన్ కష్టాలను దాటుకుని షూటింగ్ చేసుకున్న ఈమూవీ సైలెంట్ గా రిలీజ్ కు రెడీ అయ్యింది. అభిమానుల నిరీక్షణకు తెరదించుతూ త్వరలోనే విక్రమ్ గా రానున్నాడు కమల్ హాసన్. ఖైదీ, మాస్టర్ లాంటి సూపర్ హిట్ సినిమాల దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను రూపొందిస్తున్నారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై కమల్ హాసన్, ఆర్.మహేంద్రన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కమల్‌తో పాటు ఈ సినిమాలో విజయ్ సేతుపతి, ఫహద్ ఫాజిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా విక్రమ్ సినిమాలో గ్యాంగ్ స్టర్ గా కమల్ కనిపించనున్నారు.

కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్‌కుఅద్భుతమైన స్పందన వచ్చింది. కాగా తాజాగా విక్రమ్ సినిమా షూటింగ్ పూర్తైనట్లు మూవీ టీమ్ ప్రకటించింది.అంతే కాదు సినిమా రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేయబోతున్నారు. ఫహద్ ఫాజిల్ గన్ పేల్చే వీడియోను విడుదల చేసిన మేకర్స్..మూవీ రిలీజ్ డేట్ ను కూడా లాక్ చేశారు. మార్చి14న విక్రమ్ చిత్రం విడుదల తేదీని ప్రకటించబోతున్నట్టు ట్విట్టర్ వేదికగా చిత్రబృందం ప్రకటించింది. తెలుగులో కూడా విక్రమ్ పేరుతోనే రిలజ్ కాబోతున్న ఈ సినిమాలో మలయాళ నటుడు జయరామ్ తనయుడు కాళిదాస్ జయరాం, నరేన్ , ఆంటోనీ వర్గీస్, అర్జున్ దాస్, శివానీ నారాయణన్ తదితరులు ముఖ్య పాత్రలు చేశారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించిన ఈ సినిమాకు గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్ ఆశలన్నీ ఈసినిమాపైనే పెట్టుకున్నారు.

# పాన్ ఇండియా మూవీ రాధేశ్యామ్...



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గుడుపుతున్నాడు. ఈయన నటించిన లేటెస్ట్ చిత్రం 'రాధేశ్యామ్'. రాధాకృష్ణ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మార్చి11వ తేదీన శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే చిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు, ట్రైలర్లు ఇలా ప్రతి ఒక్కటి సినిమాపైన రెట్టింపు అంచనాలను నమోదు చేశాయి. ఇండియాలో ఇప్పటివరకు చూడనంత గ్రాండ్‌గా వస్తున్న లవ్ స్టోరీ ఇది. ఒక రకంగా ఈ సినిమాను ఇండియన్ టైటానిక్ కూడా అంటున్నారు. 1970 బ్యాక్‌డ్రాప్‌లో ఇటలీ నేపథ్యంగా సాగే ప్రేమకథ ఇది. దీని కోసం భారీగా నిర్మాతలు ఖర్చు పెట్టారు కూడా. ప్రభాస్ గత సినిమాల మాదిరి మాస్ కమర్షియల్ అంశాలు ఇందులో అంతగా లేకపోయినా కూడా బిజినెస్ మాత్రం బాగానే జరిగింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ మలయాళ భాషల్లో కూడా రాధే శ్యామ్ భారీ బిజినెస్ చేసింది. ఈ చిత్రంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన పూజా హెగ్డే నటించింది.


---

# సత్యరాజ్-ప్రభాస్ కాంబినేషన్ మరోసారి వర్కవుట్ అవుతుందా?



ప్రభాస్ నటిస్తున్న రాధేశ్యామ్ చిత్రంలో సత్యరాజ్ కూడా మరో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఇటీవల చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభాస్ మాట్లాడుతూ, సత్యరాజ్ సార్ నా లక్కీ మస్కట్. నేను ఆయనతో కలిసి మిర్చి సినిమాకి పని చేసాను. అది సూపర్ హిట్ అయ్యి ఆ తర్వాత బ్లాక్ బస్టర్ హిట్ అయిన బాహుబలి లో పనిచేశాను. రాధే శ్యామ్ మా ఇద్దరికీ మరో మైలురాయిగా నిలిచిపోతుందన్న నమ్మకం ఉంది. ఈ సినిమాలో ఆయన క్యారెక్టరైజేషన్ చాలా పవర్ ఫుల్ గా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది అని ప్రభాస్ అన్నారు. సరిగ్గా ఈ అనుబంధంతోనే రాధేశ్యామ్ చిత్రంలో కామియో రోల్ ఆఫర్ చేసినా అంత పెద్ద స్టార్ సత్యరాజ్ అంగీకరించారట. ఆ విషయాన్ని తానే స్వయంగా వెల్లడించారు. నిజానికి కామియోల్లో నేను నటించను.. కానీ డార్లింగ్ ప్రభాస్ కోసం అంగీకరించాను. రాధేశ్యామ్ లో నా పాత్ర కీలకమైన పాయింట్ తో ఉంటుంది. కథను నడిపించే పాత్రగా కనిపిస్తుంది అని కూడా వెల్లడించారు.

ఇదిలా ఉంటే తమిళనాడులో రాధేశ్యామ్ ప్రమోషనల్ ఈవెంట్ లో కట్టప్పతో ప్రత్యక్షమైన ప్రభాస్.. నిజంగానే సత్యరాజ్ తో తనకు ఉన్న అనుబంధం గురించి వెల్లడించాడు. మిర్చి సమయం నుంచి తనతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. సత్యరాజ్ సర్ అని ప్రస్తావిస్తూ వేదికపై ఉన్న ఇతర టెక్నీషియన్లందరినీ సర్ అని గ్రౌండ్ టు ఎర్త్ పిలుస్తూ డార్లింగ్ అందరినీ ఆకట్టుకున్నారు. సరదా సరదాగా మాట్లాడేస్తూ పాన్ ఇండియా స్టార్ ఎంతో జోవియల్ గానూ కనిపించారు. 1970ల నాటి నేపథ్యంలో సాగే రాధే శ్యామ్‌లో ప్రభాస్ హస్తసాముద్రిక నిపుణుడిగా నటిస్తున్నాడు. ఇటలీ-జార్జియా- హైదరాబాద్ లోని అరుదైన లొకేషన్లలో తెరకెక్కింది. అత్యుత్తమ సాంకేతిక అంశాలు మరియు అద్భుతమైన విజువల్స్ తో కూడిన ఈ చిత్రానికి అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. ఇందులో పూజాహెగ్డే కథానాయిక. రెడ్ జెయింట్ మూవీస్ సమర్పణలో యువి క్రియేషన్స్ నిర్మించింది. సత్యరాజ్ సహా జగపతి బాబు- భాగ్యశ్రీ లాంటి సీనియర్లు ఇందులో నటించారు.




## త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ నుంచి
# ఇన్‌లాండ్ ప్రాజెక్టు

రియల్ ఎస్టేట్ రంగంలో విజయాలను అందుకున్న కంపెనీల్లో ఒకటిగా త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ నిలిచింది. తాను చేపట్టిన ప్రతి ప్రాజెక్టులో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, మరోవైపు అనుకున్న సమయానికి దానిని పూర్తి చేసి కస్టమర్ల నమ్మకాన్ని నిలబెడుతూ విజయాలను సంస్థ అందుకుంటోంది. ప్రాజెక్టు చేపట్టినప్పటి నుంచి, దానిని పూర్తి చేసేవరకు ప్రణాళికతో పనిచేయడం ద్వారా అనతికాలంలోనే ప్రాజెక్టులను కంపెనీ పూర్తి చేస్తోంది. చిన్న నివాస సముదాయమైనా, పెద్ద టౌన్‌షిప్ నిర్మాణమైనా నాణ్యతతో అందించడమే తమకు ముఖ్యమని కంపెనీ చెబుతోంది.

త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ ప్రస్తుతం వివిధ ప్రాజెక్టులను చేపట్టింది. ఇన్‌లాండ్ పేరుతో ఫామ్‌లాండ్ అమ్మకాలను కూడా త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభించింది. దీనికి సంబంధించిన వివరాలకోసం ఫ్లయర్‌ను చూడండి.

అందులో త్రిపుర ల్యాండ్‌మార్క్ 3, గ్రీన్ అల్ఫా, త్రిపుర గ్యాలక్సీ ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే చాలామంది కస్టమర్లు ఈ ప్రాజెక్టులపై మోజు చూపించి కొనుగోలు చేశారు. ఈ కంపెనీకి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకోసం కంపెనీ వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

నిజామాబాద్ హైవే చేగుంట వద్ద ఫామ్‌లాండ్‌ను కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తయారు చేసి విక్రయిస్తోంది. ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఈ స్థలం ఉండటం వల్ల భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని కంపెనీ చెబుతోంది. 400 ఎకరాలు 1770కిపైగా ప్లాట్లు అమ్మకాలకు సిద్ధంగా ఉన్నాయి. స్థలమంతా పెన్సింగ్‌తో పటిష్టమైన రక్షణను ఏర్పాటు చేశారు. ప్రకృతి ఒడిలో సేదతీరేలా ఈ ఫామ్‌లాండ్ కనిపిస్తాయి. మేడ్చల్‌కు 51 కి.మీటర్ల దూరంలో ఈ స్థలం ఉంది. చేగుంట నుంచి 9 కి.మీ దూరంలో ఈ స్థలం ఉంది. ఈ ఫామ్‌లాండ్‌లో ఎన్నో సదుపాయాలను కూడా కల్పించారు. బోటింగ్, క్లబ్ హౌజ్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇతర వివరాలకు ఫ్లయర్‌ను చూడండి.

www.tripurarealestates.com, Ph: 7304025025 / 9100447761

---


# ఆటా మహాసభలకు ఇళయరాజా... జగ్గీవాసుదేవ్

## ఆటా అధ్యక్షుడు భువనేష్ బుజాల

అమెరికా తెలుగు సంఘం (ఆటా) వాషింగ్టన్‌డీసిలో జూలై 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న 17వ ఆటా మహాసభలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వాల్టర్ ఇ వాషింగ్టన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ వేడుకలకోసం ఇప్పటికే ఏర్పాట్లను పెద్దఎత్తున చేస్తున్నారు.

ఆటా మహాసభలకు సినీరంగంలో అగ్రశ్రేణి సంగీత దర్శకుడైన ఇళయరాజా హాజరవుతున్నారు. ఈ మహాసభల్లో ఆయన సంగీత కచేరీ ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతుందని చెబుతున్నారు. మహాసభలకే ఇది హైలైట్‌గా నిలుస్తుందన్నారు. అలాగే ఆధ్యాత్మికవేత్త సద్గురు జగ్గి వాసుదేవ్ ప్రత్యేక ఉపన్యాసం, మీట్ అండ్ గ్రీట్ ఉంటుందని ఆటా నాయకులు తెలిపారు. అమెరికాలో భారత రాయబారిగా ఉన్న తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, టీటీడీ చైర్మన్, ఎంపి వై.వి. సుబ్బారెడ్డి తదితరులు వస్తున్నారని, ఆధ్యాత్మిక వేత్త శ్రీ కమలేష్ డి పటేల్, అలాగే సాహిత్యరంగం నుంచి నందినీ సిదారెడ్డి, తనికెళ్ళ భరణి, సినీరంగం నుంచి నందమూరి బాలకృష్ణ, అల్లరి నరేష్, మంచు విష్ణు, శివబాలాజీ, రవి మాదాల, రామ్ మిర్యాల, సాయికుమార్, ఆది సాయికుమార్ తదితరులు వస్తున్నారని కూడా ఆటా నాయకులు పేర్కొన్నారు.

మరోవైపు ఈ మహాసభల విజయవంతానికి వివిధ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు.



PREMIUM VILLA PLOTS

Projects By

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed a commercial huge Hotel with all Amenities*







LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

Warm Welcome to
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353

RNI APTEL/ 2010 / 34498




Part of 250acres, BTR Township with
**world class Amenities**

## The Most Luxurious Address in Emerging Hyderabad

- Bookings Open 3 & 4 BHK Luxury Flats
- Sizes from 1334 Sq.ft to 3068 Sq.ft

**Villas ▪ Plots ▪ Flats**

hmda
Growing Global

Member
CREDAI









For Booking Call:
**9912 797979 / 99858 23239**

www.makprojects.com

SITE OFFICE
**BTR Township**
26th Mile stone on Srisailam Highway,
Thummaluru village, Maheswaram Mandal,
Hyderabad, Ranga Reddy Dist - 501359. Telangana.

CORPORATE OFFICE
**M.A.K PROJECTS PRIVATE LIMITED**
Park Citi Plaza, Road No.1, Banjara Hills,
Hyderabad – 500034. Telangana.